
# ఇడియట్ బాక్స్

కలర్ టీ. వీ. లోని రంగుల్లా కైలాస పర్వతం మెరిసిపోతోంది. జటాజూటంలో అర్ధ చంద్రుణ్ణీ - మెడ చుట్టూ - చేతులకూ శంకరాభరణాల్ని ధరించి, వంటినిండా విభూతి, చర్మంతో తయారు చేసిన కాస్ట్యూమ్స్ ధరించి - హాండ్ ప్రాపర్టీస్ త్రిశూలం, ఢమరుకం చేతబట్టుకుని రోజూ మాదిరి కొలువుదీరాడు పరమ శివుడు. హడావుడీగా మేసేసిన నానా రకాల చెత్తనూ, వాల్ పోస్టర్లనూ, మండీలో పారేసిన కూరగాయల్నీ తిరిగి దంతాల మధ్యకు తెచ్చుకుని తీరిగ్గా నెమరువేసే బృహత్తర కార్యక్రమంలో బీజీగా కూలబడ్డారు శ్రీమాన్ నందీశ్వరుల వారు. ప్రమథ గణాలన్నీ పార్వతి వైపే చూస్తున్నాయి. కాస్సేపు ఊరుకోండన్నట్లుగా సైగ చేస్తోంది పార్వతి.

వెండి కొండలోని ఒక బండరాయి చాటున కూర్చున్న వినాయకుడు మాత్రం తన కెదురుగా రెండు పెద్ద పీపాల్లోని ద్రవాన్ని నెమ్మదిగా తొండంతో జుర్రుతూ - "ఐ లవ్ యూ పీయూషా!" అంటూ బొజ్జంత కదిలేలా ఆనందంతో నవ్వుతున్నాడు. క్రిందబడ్డ ద్రవాన్ని చకచక నాకేస్తూ యమ బిజీగా ఉన్నదాయన వాహనం మూషికేశ్వర్. వీటన్నింటితో సంబంధం లేనట్లు ఎయిర్ రైడింగ్‌లో నెమలి కాళ్ళకు చుట్టుకుని వచ్చిన యాంటినాను పరీక్షగా జూస్తూ దాన్తో ఆడుకుంటున్నాడు కుమార స్వామి.

ప్రమథ గణాలన్నీ పార్వతి వైపు ఆశగా చూశాయి. మరి కొద్దిసేపు ఆగమన్నట్లుగా సైగ చేసి హడావుడి పడుతోంది పార్వతి.

"ఏమైంది పార్వతీ!" - అంటూ ఆమెనూ - ప్రమథ గణాల అవస్థనూ గమనించిన పరమ




శివుడు హఠాతుగా ప్రశ్నించాడు.

పార్వతి ఉక్కిరి బిక్కిరయింది.

"అది కాదు ఆర్య పుత్రా!" - చేతులు తెగ నలిపేసుకుంటూ మెలికలు తిరిగింది పార్వతి.

"ఏమిటా కొత్త పిలుపు?" - విస్తుపోయాడు పరమ శివుడు.

"ప్రస్తుతం ఇలా పిలవడమే లేటెస్ట్ ఫ్యాషన్ - అయినా మీ రెప్పుడూ టీ. వీ. లో మహా భారత్

చూళ్ళేదామె - అందులో ఇలానే పిలుచుకుంటూ ఉంటారు !"

"ఐసీ - టీ. వీ. లో 'మహా భారత్ సీరియల్ చూశావన్న మాట ! ఇంతకీ ఎలా ఉందేమిటి?"

"అద్భుతం - ఒక్క మాటలో చెప్పాలంటే వండర్‌ఫుల్ - కాకపోతే మహాభారత్ చూసిన జనమంతా మీ గురించి కామెంట్ చేస్తుంటే మా అందరికీ ఇదిగా ఉంది" - అంటూ దీర్ఘం తీసింది పార్వతి.

"వ్వాట్ - మహాభారత్ - అదంతా పాండవుల - కౌరవుల సబ్జెక్ట్! కృష్ణుడి మిస్టరీ - ద్రౌపది హిస్టరీ ! అందులో మన రోలేం లేదు. మరింతకీ కామెంట్ ఏమిటో చెప్పావ్ కాదు !" - ప్రశ్నించాడు పరమ శివుడు.

"ఓ సండే మాణింగ్ మహాభారత్‌లో అభిమన్యుని మర్డర్ జరిగింది గదా! అభిమన్యుడు పద్మ వ్యూహంలోకి ప్రవేశించిన తరువాత పాండవులు అతగానికి రక్షణగా రాకుండా జయద్రధుడు అడ్డుకుంటాడు. మీరా జయద్రధునికి ఒక రోజంతా పాండవుల్ని యుద్ధంలో కదలకుండా చేసేట్లు వరమిచ్చేశారుట. అందుకు జనమంతా పబ్లిగ్గా మిమ్మల్ని క్రిటిసైజ్ చేశారు. మూతిని మూడొంకర్లు తిప్పుతూ చెప్పింది పార్వతి.

బోళా శంకరుడు తేలిగ్గా నవ్వేశాడు.

"అప్పుడలా చేయాల్సొచ్చింది మరి - కాని, అది జరిగి కొన్ని వేల సంవత్సరాలయింది గదా - నువ్ ఓ సన్ డే మాణింగ్ అంటున్నావు ! వాటీజ్ దిస్ కన్‌ఫ్యూజన్ డాళింగ్?" - మన్ను తిన్నట్లు మొద్దుల్లా పడున్న పాముల్ని ఆప్యాయంగా నిమురుతూ అయోమయంగా చూశాడు పరమ శివుడు.

ప్రథమ గణాల వెనుక వరుసలో నిలబడ్డ ఒక పెద్ద దేవత కిసుక్కున నవ్వేశాడు.

"ఏవమ్మో! - మీ ఆయన కింకా విషయం అర్థమైనట్లు లేదు. నన్ను చెప్పెయ్యమంటావా?" అన్నాడాయన.

"షటప్ - మీ ఆయన్ని రెండోసారి ఫూల్ని చేయాలనా - అసలు నీ మాటలు వినే చెట్టు తొర్రలో ఎవ్వరికీ తెలియకుండా మకాం పెట్టాడు - వెతకలేక ఎంత ట్రబులయిందో - వెధవ శని" - విసుక్కుంది పార్వతి.

"వోరి వోరి నువ్వా ! నువ్వెప్పుడు దావరించావోయ్ శనీ. నిన్ను ఇండియాకు ఇన్‌చార్జిగా పంపి చాలాకాలమయిందే! ఎప్పుడొచ్చావేంటి?" అన్నాడు పరమ శివుడు.

"ఆర్నెల్లయింది - ఇప్పట్లో మన అవసరం ఏం లేదక్కడ" - తల వేలాడేశాడు శనిదేవుడు.

"చాల్లెండి మీ పరామర్శ - మన కైలాసానికో లో పవర్ టి. వి. ట్రాన్స్ మిషన్ స్టేషన్ కావాలండీ ! మీరు తెప్పిస్తారా - లేదా?" ఆవేశంతో కొంగును నడుము చుట్టూ బిగించింది పార్వతి.

ప్రమథగణాలన్నీ సంతోషంతో తలలూపాయి. అందులోని పోకిరీ ఒకడు శంఖం కూడా ఊదేశాడు.

పరమ శివుని ముఖం గంభీరంగా అయింది. జరిగిన తొందరపాటును గ్రహించిన పార్వతి చటుక్కున శివుడికి దగ్గరగా జరిగింది.

"అది కాదు డాళింగ్ - ప్రతి ఆదివారం ఉదయం టి. వి. లో మహాభారత్ సీరియల్ ప్రసారమైన విషయం మీకు తెలుసుకదా? - మన స్టాఫ్ అంతా భలే ఇంటరెస్టింగ్‌గా చూశార్లే" అన్నది నెమ్మదిగా పార్వతి.

శనిదేవుడు అవునన్నట్లుగా తలూపాడు.

"అవునవును సాంబశివా! ప్రతి ఆదివారం పార్యతమ్మ - కుమార స్వామి నెమలి వాహనం మీదెళ్ళి ఖాట్మండూలో టి. వి. చూసొస్తున్నారు. ఇప్పుడు హిమాలయాల మీద సీరియల్ వస్తున్నదట. టి. వి. సీరియల్స్ అన్నీ వదలకుండా చూస్తున్నారు.

ప్రథమ గణాలన్నీ కూడా ఫాలో చేస్తున్నాయి - ఒక్క మీ నందీశ్వరుడు తప్ప. అదే కైలాసంలో టీ. వీ. రిలే స్టేషన్ ఉందనుకోండి - అందరం ఎంచక్కా ఇక్కడే టి. వి. చూస్కోవచ్చుగదా !"

ప్రథమ గణాలన్నీ ఒక్కసారిగా శివ స్తోత్రం చేయసాగాయి. "అబ్బ చాలించండి - అరిగిపోయిన రికార్డులా ఎప్పుడూ ఈ పాత పాటేనా?" అంటూ అరిచాడు శివుడు. తరువాత నెమ్మదిగా అన్నాడు.

"ఈ మధ్య భూలోక పర్యటనలో వాల్ పోస్టర్లు కనబడితే నందీశ్వరుడు నమిలేసి ఇష్టమొచ్చినట్లు గెంతడం మొదలెట్టాడు. ఆ పోస్టర్లో ఏం మహాత్మ్యం ఉందోనని చూశాను. "శివ" అని రాసుంది. అదేమిటో తేల్చుకుందామని మారువేషంలో థియేటర్లోకెళ్ళి ఆ పిక్చర్ చూశా. భలే బావుందిలే - ఆ జీన్స్ డ్రెస్‌లో వున్న హీరో - ఆ పాటలు - పిక్చర్ వండర్ ఫుల్ అనుకో' ఉన్నట్లుండి ఊపు అందుకున్న వాడిలా శివుడు "జగడ... జగడ... జగడ..." అంటూ బ్రేక్ తాండవం చేశాడు.

శని దేవుడు మాత్రం ధర్నా చేస్తున్న పెద్ద మనిషిలా శివుని కెదురుగా, అడ్డంగా నిలబడ్డంతో మహదేవుడికి ఒళ్ళు మండిపోయింది.

"ఎందుకా వెధవ చూపు - మీకేం కావాలో చెప్పండి."

ప్రమథ గణాలు, పార్వతి దూరాన యాంటీనాతో ఆడుకుంటున్న కుమార స్వామి, పీయూష పీపాలు ఖాళీ చేసిన విఘ్నేశ్వరుడు అంతా కఠరస్‌గా పలికారు.

"కైలాసానికో టీ. వీ. రిలే స్టేషన్ కావాలి !" వుయ్ డిమాండ్ టి. వి. రిలే స్టేషన్' అంటూ.

పరమ శివుడు ఆలోచనలో పడ్డాడు.


ప్రమథ గణాలన్నీ నిశ్శబ్దంగా ఉండిపోయాయి.

ఇదంతా గమనిస్తున్నా విఘ్నేశ్వరుడు శివుని గురించి గ్రహించినట్లు తలూగించి - ముందుకు వచ్చి సాష్టాంగ నమస్కారం కావాలి. వుయ్ డిమాండ్ టి. వి. రిలే స్టేషన్' అంటూ.


ఇదంతా గమనిస్తున్నా విఘ్నేశ్వరుడు శివుని ఆలోచనల్ని గ్రహించినట్లు తలాడించి - ముందుకొచ్చి సాష్టాంగ నమస్కారం చేశాడు. కాళ్ళూ, చేతులూ, తొండం అన్నీ సరిగ్గా నేలకానాయి.

"ఛీ ఛీ - పాడు కంపు - బిడ్డడెలా చిక్కిపోయాడో" - మనసులోనే అనుకుంది పార్వతి.

"డిష్ యాంటీనా ఒకటుంటే చాలు. బూస్టర్ సాయంతో ఖాట్మండ్‌లో ప్రసారమయ్యే ప్రోగ్రామ్స్' అన్నీ టీ. వీ. లో చూడొచ్చని మా ఫ్రెండ్ చెప్పాడు" - టీ. వీ. యాంటీనాతో ఆడుకుంటున్న కుమార



# హామేషా తమాషా




## అగ్గిపుల్లలతో సిలువ - చదరం

నాలుగు అగ్గిపుల్లలను పెట్టెలోంచి తీసి, 1వ బొమ్మలో చూపినట్లు సిలువ ఆకారంలో అమర్చు.

"ఇందులో నుంచి ఒకే ఒక పుల్లను కదిపి, చదరం చేయగలరా?" అని మీ స్నేహితులను అడుగు.

వాళ్ళు రకరకాలుగా ప్రయత్నించి, తమకు చేతకాదని చేతు లెత్తేస్తారు. అప్పుడు నువ్వు ఇలా చేసి చూపించు.

ఆ నాలుగు పుల్లల్లో ఒకదాన్ని రెండే రెండు మిల్లీమీటర్ల దూరం కిందికి లాగు. అంతే! అగ్గిపుల్ల కొనలు కలిసిన చోట చిన్నారి చదరం ఏర్పడుతుంది 2వ బొమ్మలో చూపినట్లు!

-డా. మహీధర నళినీమోహన్

స్వామి అన్నారు.

శివుడు ఆలోచనలో పడ్డాడు.

"డాడీ - మీ మనసులో -- డిష్ యాంటీనా - బూస్టర్ - వైరు కొండానికి డబ్బు కోసం ఆలోచిస్తున్నారు గదూ!" అన్నాడు వినాయకుడు.

"అవును" - తన చుట్టూ ఉన్న బూడిద కుప్పల వైపు విచారంగా చూస్తూ తలాడించాడు పరమ శివుడు.

"నువ్వేం విచారించకు ఫాదర్! మనకు బోలెడన్ని స్థిరాస్థులున్నాయి. మనం ఉంటున్న ఈ వెండి కొండలోంచి నాలుగు పెద్ద సైజు బండల్ని అమ్మేస్తిమా - ఒక్క డిష్ యాంటీనా ఏంటి, ఏకంగా కలర్ టి. వి., వి. సి. ఆర్. లతో బాటు నాలుగు టన్నుల ఉండ్రాళ్ళు కూడా వస్తాయి. మరి ఉండ్రాళ్ళు తింటూ - టి. వి. చూస్తుంటే ..." వినాయకుడు లొట్టలేయసాగాడు.

కుమార స్వామి గయ్‌మంటూ లేచాడు.

"బుద్ధి లేకపోతే సరి - ఎంతసేపూ ఉన్నదంత అమ్ముకుని ఉండ్రాళ్ళు మెక్కేయాలనే ఈ అన్నయ్య ఆలోచన - ఈ కొండలోంచి గులకరాయి తీయడానికి కూడా నేనొప్పుకోను" ఖచ్చితంగా చెప్పాడు.

పరమ శివుడుకి పిచ్చి కోపమొచ్చింది.

"మీరిద్దరూ నోర్మూసుకుపడుండండి - నేనేమైనా రాజకీయ నాయకుణ్ణనుకున్నారా - కొడుకుల్ని వెనకేసుకు రావడానికి - చెమ్డాలూడదీస్తా" భగ్గుమంటూ శని వైపు తిరిగాడు.

"పిలిచారా సార్..." శని దగ్గరకు రాబోయాడు.

"నువ్వు దగ్గరకు రాకు - నువ్విలా రాబట్టే నా కొడుకులిద్దరూ కొట్టుకుంటున్నారు. వెంటనే ఇక్కణ్ణుంచి వెళ్ళు."

"చిత్తం - కానీ నాకు రెండ్రోజులు టైమివ్వండి. రెండు సీరియల్స్ చూసి వెడతాను. ప్లీజ్."

"నీ యిష్టమొచ్చినట్లు ఏడు - ముందీ కైలాసాన్ని మాత్రం రెండ్రోజుల్లో ఖాళీ చెయ్ - అన్నట్లు మరిచాను. ఇంతకీ టీ. వీ. రిలే స్టేషన్ సంగతేవిటి - భూ లోకంలో ఈ శాఖ నెవరు చూస్తున్నారు?"

"నే చెబుతానండీ - ఉపేంద్ర అని, మహా దొడ్డ మనిషి లెండి. మీ మాట కాదనడు - వెళ్ళి ఓ టీ. వీ. రిలే స్టేషన్ మన కైలాసానికి శాంక్షన్ చేయించుకురండి" హుషారుగా చెప్పింది పార్వతి.

"ఒకవేళ ఆయన కాదంటే...!" - సందేహం వెలిబుచ్చాడు పరమ శివుడు.

"అలా ఎన్నటికీ జరగదు - అన్నీ మంచి పనులే చేస్తున్నాట్ట ఆ ఉపేంద్ర."

"ఏమిటో ఆ మంచి పనులు?"

"సింగిల్ ఎపిసోడ్‌కి మూడు వేలు లంచమడిగే అధికారులందరినీ మార్చాడట. ఆకాశవాణికి, దూరదర్శన్‌కి స్వతంత్ర ప్రతిపత్తి నిచ్చేందుకై బిల్లు నొకదాన్ని ప్రవేశపెట్టాడట. అవినీతి అధికారులందరినీ బదిలీ చేశాట్ట..." ఏకధాటిగా చెప్పేయసాగింది పార్వతి.

"స్టాప్... స్టాప్... ఇవన్నీ నీ కెలా తెలుసు?"

"మానస సరోవరానికొచ్చే ఇండియన్ టూరిస్టులు చెప్పుకుంటుంటే విన్నాను."

"వాళ్ళు చెప్పుకునేదంత నిజమేనని ఏమిటి గ్యారంటీ?"

"ఈ మధ్య ఆంధ్రాలో ఇంటలిజెన్స్ డి. ఐ. జి. గా పని చేసే అప్పారావనేనని పెద్ద మనిషి టూరిస్టులా వచ్చాడు. అతను స్వయంగా చెబుతుంటే వినడమే కాదు - అతని మనసులో సైతం ప్రవేశించి. నిజం తెలుసుకున్నాను."

"అయితే కైలాసంలో రిలే స్టేషన్ పెట్టించాలని చాల్రోజుల్నుంచీ ప్లాన్ చేస్తున్నావన్నమాట" సాలోచనగా అన్నాడు శివుడు.

"అవునండీ - పేరుకు కైలాసమే కానీ ఒక్క రేడియో స్టేషనూ రాదు. కనీసం టీ. వీ. రిలే స్టేషనైనా లేకపోతే ఎలా చెప్పండి - ఆ ఉపేంద్ర పెద్ద మనిషి. మీరడిగితే కాదనడు - ప్లీజ్! ఒక్కసారి అడగండి."

శివుడు అడ్డంగా తలాడించాడు.

"నే నడగను" - మొండిగా సమాధాన మిచ్చాడు శివుడు.


"ఇంతలోనే ఏమైందండీ" - విస్తుబోతూ అడిగింది పార్వతి.

"దివ్యదృష్టితో అంతా తెలుసుకున్నాను. ఆయన పూర్తి పేరు పర్వతనేని ఉపేంద్ర. ఆ పేరున్న వాళ్ళను నే నేమీ అడగను" - సీరియస్‌గా చెప్పాడు శివుడు.

"ఐ సీ - ఆయ నింటి పేరు పర్వతనేని కాబట్టి - నేను పర్వతరాజు కూతుర్ని కాబట్టి - పాత పగలు మనసులో పెట్టుకుని కుళ్ళిపోతున్నా రన్నమాట! ఛీ ఛీ! మీ మగాళ్ళంత ఇంతే" - ధుమ ధుమ లాడింది పార్వతి.

శివుడు ఇబ్బందిగా ముఖం పెట్టాడు. గరళం తాగినప్పటి ఫోజు పెట్టాడు.

ప్రమథ గణాలు వినకుండా రహస్యంగా పార్వతితో చెప్పాడు.



"ఉపేంద్రను డైరక్ట్‌గా అడగడం బావుండదు. పోనీ ఎవరితోనైనా చెప్పిస్తే ఎలా ఉంటుంది?"

పార్వతి మనసులో మెరుపు మెరిసింది.

"అబ్బ... ఇం కాలన్యం చెయ్యకండి - వెంటనే యన్టీఆర్‌తో చెప్పిద్దామండీ - అతడు మీ రడిగితే కాదనడు."

శివుడు ఒక్క క్షణం ఆలోచించాడు. ఆ తరువాత తల అడ్డంగా ఊపేశాడు.

"ఏమండీ - ఏమైందండీ - యన్టీఆర్ మీ భక్తుడే గదా!"

"లాభం లేదు పార్వతీ - అత డొట్టి జగమొండి."

"అత డేం పాపం జేశాడండీ?"

"మొన్నటికి మొన్న అతగా డేంజేశాడో తెలుసా?"

"ఏం జేశాడండీ?"

"నే నెంతో భద్రంగా, సీక్రెట్‌గా మీ సిస్టర్ గంగను తల్లో పెట్టుకుంటే, దానికి పోటీగా తెలుగుగంగ అనే పేరెట్టి రాయలసీమ, మద్రాస్ మొత్తం గంగను పారిస్తానని దేశమంత ప్రచారం చేశాడు" - బుంగమూతి పెట్టేశాడు శివుడు.

"ఓ అదా! అందులో త ప్పేముందండీ - సౌతిండియాలో గంగ ఎక్క డుందండీ - ఏదో పేరు పెట్టుకుని సంతృప్తిపడ్డాడు - ఇలాంటి చిన్న విషయాలు పట్టించుకోకండి."

ముక్కంటి పెడమొగం పెట్టాడు.

"అంతేకాదు పార్వతీ! మా దేవతల వేషాలన్నీ తెరమీద వేసి అతగా డొక్కడే పాప్యులర్ గావాలా - మా దేవత లందరి భూలోక సర్వేలో తేలిం దేమంటే - రాము డంటే యన్టీఆర్‌ట - కృష్ణు డంటే యన్టీఆర్ - శివు డంటే యన్టీఆర్ - విష్ణు వంటే యన్టీఆర్ - మరి మేమంత చేతులు ముడుచుకు కూర్చోవాలా! ఆయ్" - గదమాయించాడు పరమశివుడు.

"ఓ మై గాడ్ - అసూయ ఆడాళ్ళకే ననుకున్నాను స్మీ - మీగ్గూడా - మీ మగ దేవతల గ్గూడా జెలసీ ఐ మీన్ అసూయగా ఫీలవడం తప్ప దన్నమాట - ఎంత ద్వేషం" - ఆశ్చర్యపోయింది పార్వతి.

"ద్వేషం లేదు - పాడు లేదు. ఒక్కసారి భూలోకంవైపు చూడు - ఎవడైనా చిత్తశుద్ధితో శివపూజ చేస్తున్నాడా? విభూతి పూజ, ఆకు పూజ, కుంకుమ పూజ, అష్టోత్తరం కనీసం మంత్రపుష్పమైనా ఏదో మొక్కుబడిగా తప్ప చిత్తశుద్ధితో చేస్తున్నాడా - దీ నంతటికీ కారణం ఆ సినిమాలే గదా మరి!" చెప్పేశాడు బోళాశంకర్.

"బావుంది మీ వరస - సినిమాలకు మనకు దక్కే నైవేద్యాలకు సంబంధ మేంటండీ?" విస్తుబోతూ అడిగింది పార్వతి.

"అద్గదే సంబంధం - దేము ళ్ళెవరికీ ముఖాలు లేవా? మా అందరికీ ముఖాలు లేకుండా, మేం భూలోకానికి మఫ్టీలో గాదు... ఒరిజినల్ కాస్ట్యూమ్స్‌తో వెళ్ళినా ప్రజలు మమ్మల్ని గుర్తుపట్టకుండా చేశా డా యన్టీఆర్ - ఇక ప్రజల్లో దేముళ్ళ కేం ఇమేజ్ ఉంటుంది చెప్పు!" బోలెడంత ఆవేశపడిపోయాడు బోళాశంకర్.

పార్వతి పకపక నవ్వేసింది. శివుడు విచిత్రంగా చూశాడు. ఆమె నవ్వాపుకోలేకపోతోంది. పగలబడి నవ్వసాగింది. శివుడి సగం శరీరం కదిలిపోతోంది.

"స్టాపిట్ - ఏం టా నవ్వు! అచ్చు సినిమా విలన్‌లా!" విసుక్కున్నాడు పరమశివుడు.


"హుఁ! నవ్వ కేం జేమంటారండీ - భూలోకంలో ఈమాత్రమైనా పూజలు జరుగుతున్నాయంటే అదంత ఆ సినిమాల ప్రభావమే గదండీ - ఎంతయినా యన్టీఆర్‌ది మాంచి పర్సనాలిటీ గదండీ - అందుకే ఏ దేముడి వేషమేసినా ఇట్టే ఒప్పించేస్తాడు మరి. దానివల్ల భూలోకంలో మీ ఇమేజ్ పెరిగిందే గాని... ఏం తరగలేదు."

"ఐ సీ" - అంటూ ఆశ్చర్యపోయాడు శివుడు.

"మరి కైలాసంలో టీవీ రిలే స్టేషన్ శాంక్షన్ చేయించే విషయమేంటి?" ప్రశ్నించాడు వినాయకుడు.

శివుడు తాపీగా సమాధాన మిచ్చాడు.

"ముందు న న్నా భక్తి సినిమాలన్నీ చూడనివ్వండి - అప్పుడు ఆలోచిద్దాం!" ★






ప్రేయసి-ప్రేమగా నోటి కందించిన పాలకోవా బిళ్లల్ని మురిపెంగా తిన్నాడని క్రితం వారం చెప్పుకున్నామే, ఆ సుబ్బరాజు ఇతడే!

ఓ రోజు సిటీ బస్సులో ప్రయాణిస్తున్న సుబ్బరాజును చూసిన ఓ 'గుడ్డి బిచ్చగాడు' తను అతనికి అప్పుగా ఇచ్చిన అర్ధరూపాయి కోసం చొక్కా పట్టుకున్నాడు. ఒక్క ఈ గుడ్డి బిచ్చగాడికే కాదు, మన సుబ్బరాజు మ రెందరికో ఎంతెంతో ఋణపడి ఉన్నాడు. ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఎదుట పడి 'నా అప్పు తీరుస్తావా, లేదా?' అని అడిగేసే అప్పులవాళ్ల బాధ పడలేక, సుబ్బరాజు రోజు కో వేషం చొప్పున మారుస్తుంటాడు.

అలాంటి సుబ్బరాజుకు పెళ్లి చేసి కట్నంగా వచ్చే డబ్బుతో వైభవంగా బ్రతకవచ్చునని ఆశపడి, అతనికి పెళ్లి సంబంధాలు చూసే మేనమామ ఒకాయ నున్నాడు. ఆయనే రాజా విక్రమసింహ.

మరి సుబ్బరాజుకు పెళ్లయ్యిందా?

అది

## ప్రేమాయ నమః

సీరియల్

చదివినప్పుడు గాని తెలియదు. ఈలోగా - అంటే వచ్చే వారం - రాజా విక్రమసింహను కలుసుకొందాం. సంగతేమిటో తెలుసుకొందాం.